ఆంధ్రప్రభ
మంగళవారం
24-10-2023
స్మార్ట్ ఎడిషన్
2
ఆంధ్రప్రభ






## ఇక విమానాశ్ర యాల్లోనే
# పెళ్లిళ్ల పేరయ్యలు

ఇకపై పెళ్లి సంబంధాలను విమానాశ్రయాలలోనే సెట్ చేసుకోవచ్చు. దీనికోసం ప్రత్యేక కియోస్క్ లు ఏర్పాటు చేస్తున్నారు.. తాజాగా చెన్నై విమానాశ్రయంలో పెళ్లి సంబంధాలు వెతికి పెట్టే దుకాణం ఏర్పాటు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీన్ని చూసి ప్రయాణికులు అవాక్కవుతున్నారు. పెళ్లి సంబంధాలు వెతికి పెట్టే 'ఎలైట్ మ్యాట్రిమోనీ' దుకాణాన్ని చూసిన ఓ ప్యాసింజర్ దీన్ని ట్విట్టర్ లో ఏ పేరుతో ఉన్న హ్యాండిల్ పై పోస్ట్ పెట్టారు. ఇక విమానాశ్రయాలలోనే పెళ్లిళ్లు కుదుర్చుకోవాలంటూ ఫైర్ అవుతున్నారు.. మరీ ఇంత వ్యాపార ధొరణా అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు..



# ఫ్యూచర్‌లో నేనే సీఎం

## కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన కామెంట్స్

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డిలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ భవిష్యత్ ముఖ్యమంత్రిని తానేనని పేర్కొన్నారు. వచ్చే పదేళ్లలో తాను ముఖ్యమంత్రిని కావడం ఖాయమని జోస్యం చెప్పారు. దసరా సందర్భంగా మనసులో మాటలను చెబుతున్నానని పేర్కొన్నారు. సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి అని, జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి అని.. దీనినెవరూ కాదనలేరని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో నోరు కట్టుకోవాల్సి వచ్చిందని, లేదంటే మరెన్నో విషయాలను మీతో పంచుకుని ఉండేవాడినని పేర్కొన్నారు. తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తినని తెలిపారు. కార్యకర్తలకు కష్టం వచ్చిందని తెలిస్తే అక్కడ వాలిపోతానన్న జగ్గారెడ్డి.. ప్రజల ఆశీర్వాదం ఎప్పటికీ తనపై ఉండాలని కోరుకున్నారు.



డాక్టర్ గారు.. ఆ అమ్మకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ రాత్రి ఒక్కపూట జర జాగ్రత్తగా చూసుకోండి.. ఇవ్వాల పండుగ కదా, కార్డియాలజిస్టులు ఎవరూ అందుబాటులో లేరు.. ఈ ఒక్క పూట ఇబ్బంది లేకుండా చూస్తే మార్నింగ్ కల్లా డాక్టర్లు అందుబాటులోకి వచ్చేలా చూద్దాం.. నేను ఇద్దరు ముగ్గురికి చేశాను. దసరా పండుగకు వెళ్లారు. ఎవరూ అందుబాటులో లేరు.

బ్రదర్.. నువ్వేమీ టెన్షన్ పడకు.. డాక్టర్ తో నేను అంతా మాట్లాడాను. ఈ రాత్రికి ట్రీట్‌మెంట్ కొనసాగిద్దాం.. ఇబ్బంది లేకుండా డాక్టర్ చూస్తారు. ఉదయంకల్లా మనం వేరే డాక్టర్లతో హార్ట్ ఆపరేషన్‌కి కావాల్సిన ఏర్పాట్లు చేద్దాం..

# అర్ధరాత్రి వేళ.. ఆపద్బాంధవుడు!

### ఓ జర్నలిస్టుకు ఎదురైన స్వీయ అనుభవం

- మంత్రి జగదీష్ రెడ్డి ఔదార్యం
- ఆసుపత్రి పనికి స్పందించిన వైనం
- నిన్న అర్ధరాత్రి జరిగిన యదార్థ సంఘటన

ప్రజలు దసరా పండుగను ముగించుకుని ఎవరి ఇంట వారు పండగను జరుపుకొని నిద్రలోకి జారుతున్న సమయం.. అకస్మాత్తుగా ఒక ఇంటిలో ఓ మహిళకు చాతిలో నొప్పి ప్రారంభమై పట్టణంలోని ఆసుపత్రికి పోవాలని ఆటో కట్టుకొని పట్టణంలోకి ప్రవేశించింది దసరా కావడంతో పట్టణంలో ఏ ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో లేరు చివరగా కొత్త బస్టాండ్ సమీపంలో డాక్టర్ శ్రీరామ్ ఎండీ ఫిజీషియన్ దేవుడులాగా అందుబాటులో ఉన్నారు. త్వరగా ఆ మహిళను జాయిన్ చేయించుకుని చికిత్స ప్రారంభించారు. గతంలో ఆ మహిళకు గుండెకు సంబంధించిన స్టంట్లు పడ్డాయి. ఆ మహిళకు బీపీ చూస్తే 200 స్థాయి దాటుతుంది. గతంలో ఆమె గుండెకు సంబంధించిన చికిత్స పొంది ఉండడంతో గుండె విభాగానికి సంబంధించిన డాక్టర్ ని సంప్రదించాలని మహిళా కుమారుడికి, వారి బంధువులకు డాక్టర్ చెప్పారు.

### దసరా పండుగ కావడంతో..

అయితే.. దసరా పండుగ కావడంతో సూర్యాపేటలో ఉన్న ఇద్దరు కార్డియాలజిస్టులు అందుబాటులో లేరు. అర్జెంటుగా కార్డియాలజిస్టు అవసరం కావడంతో చికిత్స పొందుతున్న మహిళ కుమారుడు ఏమీ తోచక (మెడికల్ కళాశాలలో ఎవరైనా కార్డియాలజిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని) లోకల్ ఎమ్మెల్యే, మంత్రి జగదీశ్ రెడ్డికి ఒక ఫోన్ కలిపాడు.. అంతేకాక సంబంధించిన వివరాలను ఫోన్ టెక్స్ట్ మెసేజ్ పెట్టారు. ఆ మెస్సేజీ చేసి అర నిమిషములోనే అవతలించి మంత్రి ఫోన్ చేశారు. ఆ సమయంలో నివ్వెర పోయిన ఆ వ్యక్తి ఫోన్ను కాల్ రిసీవ్ చేసుకున్నాడు. జరిగిన విషయం చెప్పగా, మంత్రి స్పందిస్తూ పట్టణంలో ప్రైవేట్ డాక్టర్లని సంప్రదించి విషయాన్ని చెబుతానని ఫోన్ పెట్టేశారు.. మళ్లీ మంత్రి ఫోన్ చేసి వారు పండుగ కారణం చేత అందుబాటులో లేకుండా పోయారని చెప్పారు. అయితే.. సూర్యాపేట మెడికల్ కళాశాలలో ఎవరైనా అందుబాటులో ఉన్నారా అని స్వయానా మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కనుక్కున్నారు.

ఈ విషయంలో ఒకవేళ మంత్రి స్పందించినా ఆయన అనుచరులో, అధికారులో.. సిబ్బందిని గాని పంపి ఉండవచ్చు.. కానీ, ఇక్కడ మంత్రి అలా చేయలేదు. అర్ధరాత్రి సమయం దాటినా తానే ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, డాక్టర్‌తో మాట్లాడారు. ట్రీట్‌మెంట్ కొనసాగేదాకా ఓపికగా ఉంటూ.. అవతలి వ్యక్తితో మాట్లాడుతూ విషయాన్ని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేశారు..


ఈ విషయాన్ని జర్నలిస్ట్ రాపర్తి కేశవ్ గౌడ్ రాయగా.. ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకున్న ఆ మహిళాపేషంట్ అతని తల్లి..

"ఒక మంత్రి స్థాయి వ్యక్తి ఇలా స్పందించటం గ్రేట్.. అందరూ అంటే ఏమో అనుకున్న" అంటూ తన స్వీయ అనుభవాన్ని షేర్ చేశారు.



### మెడికల్ కాలేజీల్లో కార్డియాలజీ విభాగం ఉన్నా..


తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నల్గొండ సిద్దిపేట సూర్యాపేట మెడికల్ కళాశాలలకు కార్డియాలజీ విభాగం వింగును కేటాయించారు. కానీ, సిబ్బందిని కేటాయించలేదని, ఈ వారం పది రోజులలో మిగతా తంతు పూర్తవుతుందని అధికారులు మంత్రికి సమాచారం ఇచ్చారు.. అంతే స్థాయిలో మంత్రి ఆ సమాధానం నాకు చెప్పారు. నాకు ఏమీ పాలు పోలేదు. మంత్రి ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా నాకు సమాచారం అందిస్తూ మా అమ్మగారి క్షేమ సమాచారాలు తెలుసుకుంటున్నారు. అయితే ఒకసారి డాక్టర్ తో మాట్లాడతానని చెప్పగా నేను డాక్టర్ కందుల శ్రీరామ్ ఫోన్ ఇచ్చాను. కార్డియాలజిస్టులు అందుబాటులో లేరని, ఉదయం వరకు కానీ వారు అందుబాటులో ఉంటారని మంత్రి డాక్టర్ కు తెలిపారు. సంబంధిత పేషెంట్ కి తెల్లవారే దాకా పర్యవేక్షణలో వైద్య సేవలను మంచిగా అందించాలని ఆయన కోరారు.. ఇదంతా ఒక సాధారణ వ్యక్తి ఫోన్ కాల్ కు స్పందించిన విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ఔన్నత్యానికి నిదర్శనం. దసరా వేళ నా ఫోన్ గాని, నా మెసేజ్ గాని స్పందించాల్సిన అవసరం లేదు.



# అమ్మకానికి వధువులు

### దీనికోసం జిప్సీ బ్రైడ్ మార్కెట్

బల్గేరియా ; వస్తువులను , జంతువులను విక్రయించే మార్కెట్‌లను మనం చూశాము. కానీ బల్గేరియాలో ఒక విచిత్రమైన మార్కెట్ ఉంది. ఈ మార్కెట్ సంవత్సరానికి ఒకసారి మాత్రమే జరుగుతుంది. ఈ మార్కెట్‌లో వయోజన ఆడపిల్లలను విక్రయిస్తారు. అవును, దీనిని జిప్సీ బ్రైడ్ మార్కెట్ అంటారు. కలైజీ అనే కమ్యూనిటీ ఎప్పటి నుంచో ఇలాంటి సంప్రదాయాన్ని పాటిస్తోంది. కలైజీ కమ్యూనిటీకి చెందిన 16 నుంచి 20 ఏళ్లలోపు వివాహ వయస్సు గల బాలికలను ఈ మార్కెట్‌కు తీసుకువస్తారు. అమ్మాయిలను బాగా అలంకరించి బజారులో పార్క్ చేస్తారు. పెళ్లికావాల్సిన అబ్బాయిలు వచ్చి అమ్మాయిలను చూస్తారు. నచ్చినవి కొంటారు.ఇక్కడ, ఎనిమిదో తరగతిలో బాలికలను పాఠశాల నుండి బహిష్కరిస్తారు. అలాంటి అమ్మాయిలను పెళ్లి చేసుకోవడానికి జిప్సీ మార్కెట్ నిర్వహిస్తారు. ఇది పురాతనమైన ఆచారం మరియు నేటికీ పాటిస్తున్నారు.



# వ్యభిచారం కూల్ ప్రొఫెషన్

### ప్రెషర్స్ కు యమ డిమాండ్

వ్యభిచారం "కూల్ ప్రొఫెషన్...ప్రెషర్స్ కు డిమాండ్ అంటూ ఓ కమెడియన్ చేసిన కామెంట్ ఇప్పుడు సోషల్మీడియాలో రచ్చరచ్చ అవుతున్నది.. ఆ కమెడియన్ కొందరు సపోర్ట్ చేస్తుంటే మరికొందరు దుమ్మెత్తిపోస్తున్నారు.. వివరాలలోకి వెళితే స్టాండ్ అప్ కమెడియన్ విదుషి స్వరూప్ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, వ్యభిచారాన్ని "కూల్ ప్రొఫెషన్" అని సంబోదించడమే కాకుండా . అనుభవజ్ఞుల కంటే ఫ్రెషర్లకు ఎక్కువ డిమాండ్ ఉన్న ఏకైక వృత్తి ఇదే అని చెప్పుకొచ్చింది. అదేవిధంగా... ఈ వృత్తిలో కంపెనీ సీఈవో కంటే ఇంటర్న్ ఎక్కువ డబ్బు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చింది. దీంతో ఆమె వ్యాఖ్యలపై పలువురు నెటిజన్లు విరుచుకుపడుతున్నారు.